17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
బుధవారం | 7 ఫిబ్రవరి 2024 | పేజీలు : 8

## వికారాబాద్‌లో పలువురు ఎస్ఐల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన ఎస్పీ కోటిరెడ్డి




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి06): వికారాబాద్ జిల్లాలో పలువురు ఎస్ఐలను బదిలీ చేసినట్లు జిల్లా ఎస్పీ కోటిరెడ్డి మంగళవారం తెలిపారు. జిల్లాలోని మోమిన్ పేట ఎస్ఐగా పనిచేస్తున్న పి.విఠల్ రెడ్డిని కరణ్‌కోట్ ఎస్ఐగా, కరణ్‌కోట్ ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్.మధుసూధన్ రెడ్డిని చన్గోముల్ ఎస్ఐగా, చన్గోముల్ ఎస్ఐగా పనిచేస్తున్న కె.గిరన్నను పెద్దేముల్ ఎస్ఐగా, పెద్దేముల్ ఎస్ఐగా పనిచేస్తున్న కాశీనాథ్‌ను వికారాబాద్ వీఆర్‌కు బదిలీ చేసినట్లు ఆయన తెలిపారు. తాండూరు టౌన్ ఎస్ఐగా పనిచేస్తున్న ఎ.అరవింద్‌ను మొమిన్‌పేట్ ఎస్ఐగా, మిగతా 3లో

## పిఎం విశ్వకర్మ స్కీమ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : పిఎం విశ్వకర్మ స్కీంలో అర్హులైన చేతి వృత్తుల వారిని గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి రుణం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. మంగళవారం నాడు కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో పిఎం విశ్వకర్మ జాయింట్ మీటింగ్ కమిటీ అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... పిఎం విశ్వకర్మ స్కీంలో అర్హులైన చేతి వృత్తుల వారిని గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి రుణం అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. కుల వృత్తుల సంఘలా ద్వారా అవగాహన కల్పించాలన్నారు. కుల వృత్తు లపై శిక్షణ ఇవ్వడం ద్వారా తరతరాలుగా కొనసాగుతూ వస్తున్న కళా నైపుణ్యాలకు వన్నె దిద్దడమే గాక ఆర్థిక పుష్టిని మిగతా 2లో

## ప్రజలకు ప్రథమిక సౌకర్యాలు కల్పించాలి

- ఫిబ్రవరి 7 నుండి 14 వరకు పారిశుద్ధ్యం పై ప్రత్యేక డ్రైవ్
- జిల్లాలో 59 కోట్లతో కూడిన 766 సీసీ రోడ్లను పూర్తిచేయాలి
- ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా గ్రామాలకు ఉపయోగపడే పనులను చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- వీసీ ద్వారా అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్



వీసీ ద్వారా అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.



వీసీలో పాల్గొన్న స్పెషల్ ఆఫీసర్లు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): గ్రామాల్లో ప్రజలకు ప్రాథమిక సౌకర్యాలు సక్రమంగా కల్పించే దిశగా ప్రత్యేక అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి తెలిపారు. మంగళవారం గ్రామాల్లో చేపట్టే వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, ఎంపీడీఓ, ఎంపిఓ లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు మేలు జరిగే విధంగా అధికారులు మనసు పెట్టి పని చేయాలన్నారు. అధికారులు నేరుగా ప్రజలకు సేవలు అందించే భాగ్యం దొరకడం బంగారు అవకాశమని అన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక అధికారులు గత ఐదు సంవత్సరాలుగా చేపట్టిన పనులతో పాటు, చేయాల్సిన పనులకు ఆదాయ వనరులపై కూడా దృష్టి సారించాలని తెలిపారు. ప్రాథమిక అవసరాలైన త్రాగునీరు సమస్య రాకుండా పైపుల లీకేజీలను సరి చేసుకుంటూ క్రమం తప్పకుండా త్రాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఫ్లో కంట్రోల్ వాల్ ఉండేలా, మోటార్ల ద్వారా అక్రమంగా నీటిని పొందడం అరికట్టాలని అధికారులకు సూచించారు. నెలలో మూడుసార్లు నీటి ట్యాంకులను తప్పనిసరిగా శుభ్రపరిచే విధంగా చూడాలని తెలిపారు. మిగతా 3లో

## ప్రత్యేక అధికారులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం

### రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారులకు జిల్లా కలెక్టర్ శశాంక. ఒరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ప్రత్యేక అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సర్పంచ్‌ల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 2వ తేదీ నుండి బాధ్యతలు చేపట్టిన ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని తెలిపారు. అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని అన్నారు. ప్రత్యేక అధికారులు 2018 పంచాయతీ రాజ్ యాక్ట్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గ్రామ పంచాయతీలకు సంబంధించిన బ్యాంక్ అకౌంటు గురించి, గ్రామంలోని ప్రత్యేక సమస్యలైన త్రాగునీరు, పారిశుద్ధ్యం, కోర్టు కేసుల పైన అవగాహన కలిగి ఉండాలని సూచించారు. రానున్న వేసవి దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామంలోని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, మారుమూల గ్రామాలకు సైతం శుద్ధ జలం అందించే దిశగా కృషి చేయాలని, లీకేజీ సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని, గ్రామాలలో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం ద్వారా ఉపాధి కూలీలకు వంద శాతం పని దినాలు కల్పించాలన్నారు. గ్రామాలను ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రత్యేక అధికారులు చర్యలు చేపట్టాల న్నారు. అందుకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ బాటి ళ్ల నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నా రు. గ్రామ పంచాయతీల ప్రత్యేక అధికారుల విధు లు-బాధ్యతలు, గ్రామ పంచాయతీ అభివృ ద్ధికి ప్రణాళిక తయారు చేయడం, మిగతా 2లో



### ఎలాంటి నిర్మణాలకైనా నిబంధనల మేరకు

## అనుమతులు ఇవ్వాలి

- అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించకూడదు
- అక్రమాలలో ప్రత్యేక అధికారులు తల దూరుస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవు
- ప్రత్యేకాధికారులు ఇబ్బందులు తలెత్తకుండా గ్రామాల పాలన నిర్వహించాలి
- ప్రత్యేక అధికారులు వారి విధులను,బాధ్యతలను పంచాయతీ రాజ్ చట్టంను అవగాహన చేసుకుని విధులు నిర్వర్తించాలి
- మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ




ప్రత్యేక అధికారుల శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,06): జిల్లాలోని గ్రామ పంచాయతీలలో ఎలాంటి నిర్మణాలకైనా నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలని, అధికారులు అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించకూడదని, అక్రమాలలో ప్రత్యేక అధికారులు మిగతా 3లో

## పిఎం విశ్వకర్మ స్కీమ్‌ను సద్వినియెగం చేసుకోవాలి

మొదటిపేజీ తరువాయి...

కలిగించి వ్యాపార అభివృద్ధి చేయడం అవుతుందన్నారు. మండలాలో ఎంపీడీఓలు, మున్సిపాలిటీలలో మున్సిపల్ కమిషనర్లు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఈ పథకానికి (18) కుల వృత్తుల పనులు చేస్తున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు అన్నారు. వాటిలో వడ్రంగి, కమ్మరి, కంసాలి, మోచీలు, తాళాల మరమ్మతులు చేసేవారు, బీట కమ్మరి, అవసలి వారు, కుమ్మరి, మేదరి, ఉప్పరి, ఎరుకలి వారు, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి, పూలల్లే వారు, దర్జీ, బెస్తవారు ఈ పథకానికి అర్హులు. ఈ పథకంతో గుర్తింపు కార్డు, ధృవీకరణ పత్రం ఇవ్వబడుతుంది. అలాగే 15,000 రూపాయల టూల్ కిట్ ను ప్రోత్సాహకంగా అందిస్తారు. ఆయా వృత్తుల పని ముట్ల కోసం ఈ పథకంతో ప్రోత్సాహకం లభిస్తుందని చెప్పారు. ఈ పథకంతో కళా నైపుణ్యం పెంపొందుతుంది. వడ్డీ రాయితీ రుణ సదుపాయంతో వ్యాపార అవకాశాలు పెంపొందుతాయి. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వరకు ఉండాలి. గత 5 ఏళ్లలో స్వయం ఉపాధి/వ్యాపార అభివృద్ధి కోసం కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ రుణాలు ఉండకూడదు. (ఉదా: ఇఝ్ఘుణఇ, ఇఝు బలజీనితిటజితి, ఝుబీటటజీ) అయితే ముద్ర, స్వనిధి పథకాల లబ్ధిదారులు తమ రుణాలను చెల్లించినట్లైతే ఈ విశ్వకర్మ పథకానికి అర్హులు. ఈ పథకం కుటుంబంలోని ఒకరికి మాత్రమే పరిమితం. ప్రభుత్వ సర్వీసులో ఉన్న వ్యక్తికి/కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించదన్నారు. కావున జిల్లాలోని ప్రజలు గమనించి ఈ పథకంను వినియోగించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం గురించి జి.ఎం. ఇండస్ట్రీస్ వివరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా పరిశ్రమల అధికారి రాజేశ్వర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గీతరెడ్డి, డీసీబీ అధికారి ధాత్రి దేవి, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి సంధ్యారాణి, జిల్లా మెప్మా పిడి శంకర్ సింగ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం

మొదటిపేజీ తరువాయి...

తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, హరితహారంలో మొక్కల పెంపకం, రికార్డుల నిర్వహణ, తదితర అంశాలపై వివరించారు. ఈ నెల 7 నుండి 14వ తేదీ వరకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 8 గం?ల నుండి ప్రారంభమవుతుందని, ఈ క్రమంలో ప్రత్యేక అధికారులకు వారి పరిధిలోని గ్రామాల సమస్యలపై పూర్తి అవగాహన కలుగుతుందని తెలిపారు. గ్రామాలలో గ్రామసభల నిర్వహణ, విధులు, నిధులు పూర్తి వివరాలు ఉంటాయని, గ్రామాలలో నిర్వహించే కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని, ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు, రాజస్వ మండల అధికారులు, ప్రతి మండలం నుండి ఒక అధికారి ప్రతి రోజు గ్రామ పంచాయతీలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 15వ తేదీన గ్రామ పంచాయతీలలో ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేసి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు మరియు ఇతర పంచాయతీ సిబ్బందికి సన్మానం చేయాలని సూచించారు. ఆయా గ్రామ పంచాయతీలలో సంబంధిత అధికారులు సరైన సమాచారం, అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదని, విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రతిమ సింగ్, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి దిలీప్ కుమార్, మిషన్ భగీరథ ఎస్.ఈ. ఆంజనేయులు, ఎస్.ఈ. పిఆర్ రాజేశ్వర్, అడిషనల్ పిడి డీఆర్డీఏ నీరజ, ప్రత్యేక అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మనిషి నల్లబోలు పుల్లారెడ్డి

- ఆయన మరణం అభిమానులకు తీరనిలోటు
- ఒకటో వార్డ్ కౌన్సిలర్ నల్లబోలు లావణ్య పాండురంగారెడ్డి



యాచారం, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : ఆపద అని ఎవ్వరు ఇంటికి వచ్చి నా... నేనున్నాననే మంచి మనసున్న మనిషి, ప్రజల సమస్యలను తన సమస్య గా భావించే వ్యక్తి నల్లబోలు పుల్లారెడ్డి అని ఆదిభట్ల మున్సిపల్ ఒకటో వార్డు కౌన్సిలర్ లావణ్య పాండురంగా రెడ్డి అన్నారు. పుల్లారెడ్డి అకాల మరణం ఆయన అభిమానులకు తీరని లోటని ఆమె అభిప్రాయపడ్డారు. ఆదిభట్లకు చెందిన నల్లబోలు పుల్లారెడ్డి అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. కాగా గురువారం నాడు జరుగనున్న ఆయన దశదిన కర్మ సందర్భంగా కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేశారు. ఈ విషయం పట్ల ఆదిభట్ల మున్సిపాలిటీ ఒకటో వార్డు కౌన్సిలర్ నల్లబోలు లావణ్య పాండురంగారెడ్డి మాట్లాడుతూ... ఎప్పుడు ప్రజల కోసం ఆలోచించే పుల్లారెడ్డి సంస్మరణ కార్యక్రమానికి సైతం అభిమానులందర్నీ ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని కొంగర కలన్ ఔటర్ రింగ్ రోడ్డు ప్రక్కన కల్వకోల్ భూపాల్ ఫంక్షన్ హాల్‌లో జరుగనుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు. ప్రముఖులు స్థానిక ప్రజలు పాల్గొనాలని ఆమె కోరారు.

## అనారోగ్యంతో సీపీఎం నేత పోలే శంకరయ్య మృతి



యాచారం, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06) : మండల పరిధిలో కొత్తపల్లి గ్రామాని కి చెందిన పోలే శంకరయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడు తూ... హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంగళవారం సిపిఎం పార్టీ నేతలు బి.మధుసూదన్ రెడ్డి, పెరుమండ్ల అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య. అమీర్‌పేట మల్లేష్. సర్పంచ్ హబీబ్‌ద్దున్. ఉప సర్పంచ్ కావలి జగన్. కావలి రాములు శంకరయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటని అభిప్రాయపడ్డారు. పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు, ప్రజా ఉద్యమాలలో పాల్గొని ప్రజల తరపున పోరాడేవారని గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబానికి సిపిఎం పార్టీ అండగా నిలుస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పోలే శివ, ఆలంపల్లి జంగయ్య, కావలి జంగయ్య, కంబాలపల్లి జంగయ్య, కొత్తపల్లి గ్రామ శాఖ కార్యదర్శి, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేను ఎలాంటి అక్రమాలకు, కబ్జాలకు పాల్పడలేదు

### దమ్మాయి గూడ మున్సిపల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి



కీసర,మేజర్ న్యూస్ ఫిబ్రవరి,06): నేను ఎలాంటి అక్రమాలకు, కబ్జాలకు పాల్పడలేదని దమ్మాయి గూడ మున్సి పల్ వైస్ చైర్మన్ మాదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మంగళ వారం నాడు ఆయనపై వచ్చిన ఆరోపణలు కం డిస్తూ, మీడియాతో మాట్లాడు తూ...నేను మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక అయినప్పటి నుండి ఎలాంటి అక్రమాలకు,కబ్జాలకు పాల్పడలేదని, కావాలనే కొందరు నా రాజకీయ అభివృద్ధిని చూసి ఓర్వలేక నా పై బురద చల్లుతున్నారని పేర్కొన్నారు.నేను ప్రభుత్వ భూమి కబ్జా చేశానని,అక్రమ లేఔ ట్ చేసి నిర్మాణాలు చేశానని అబండాలు వేస్తున్నారు.గతంలో ఇలాగే ఆరోపణ లు చేస్తే నేనే పూర్తి స్థాయిలో పరిశీలన చేయాలని అధికారులను కోరనని, కీసర మండల తహశీల్దార్ క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి ప్రభుత్వ భూమికి కంచె సైతం వేసుకొని ప్రభుత్వ భూమి అని సూచిక బోర్డు సైతం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు.అలాగే అక్రమ నిర్మాణాలు నాకు సంబంధించిన వి కావని అన్నారు.ఎవరైనా ఆధారాలు ఉంటే అధికారులకు ఫిర్యాదు చేసుకోవచ్చు ని, నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆరోపణలు చేసే వ్యక్తులని హెచ్చరించారు.

## ఇంటి పన్ను వసూలు చేసి రసీదు ఇవ్వలేదని జిల్లా ఏసీకి ఫిర్యాదు



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 06):వసూలు చేసిన ఇంటి పన్నుకు రసీదు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ అడిషనల్ కలెక్టర్ కు మంగళవారం బాధితుడు బాల నరసింహ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఘట్ కేసర్ గట్టు మైసమ్మ గుట్ట బైపాస్ రోడ్డులోని తన ఇంటి పన్ను రూ.48, 500 నగదును గత సంవత్సరం జూలైలో మున్సిపల్ కార్యాలయంలో కంప్యూట ర్ ఆపరేటర్ అనితకు చెల్లించినప్పటికీ రసీదు ఇవ్వకుండా కాలయాపన చేస్తు న్నారని, వెంటనే తనకు రసీదు అందజేసి సదరు కంప్యూటర్ ఆపరేటర్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో బాధితుడు బాల నరసింహతో పాటుగా కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్, ఘట్‌కేసర్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిండ్ల ముత్యాలు యాదవ్, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, వైస్ ప్రెసిడెంట్ కె. నాగరాజు తదితరులు ఉన్నారు.

## బాల్కాసుమన్ వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః

బాల్క సుమన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శంకర్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అయినటువంటి ఎనుముల రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను వెంటనే క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలి లేదంటే తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుంది. ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పై చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాష్ట్ర ప్రజలను అవమానపరిచినట్లుగా ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేందర్, మహేందర్ రెడ్డి, సిరాజుద్దీన్, సురేందర్, పరమయ్య, వేమారెడ్డి, మహేందర్ చారి, బాల్ రెడ్డి, ఎజాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పైన అనుచిత వాక్యాలు చేయడం సిగ్గుచేటు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటు అని జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేమారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... అధికారం కోల్పోయిన బాధలో ఏమి మాట్లాడాలో తెలియక టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని సూచించారు. ఇలాంటి వాక్యాలు చేస్తే సహించేది లేదని తీవ్రంగా ఖండించారు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటే టిఆర్ఎస్ నాయకులకు జ్ఞానం వస్తదని తెలిపారు.

## పట్టణ ఆరోగ్య కేంద్రం స్థలాన్ని పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రఘునాథ స్వామి



పట్టణ ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేస్తున్న చైర్మన్ మరియు డిఎం హెచ్ఓ డా.రఘు నాథ స్వామి

కీసర, మేజర్ న్యూస్,(ఫిబ్రవరి,06): నాగారం మున్సిపాలిటీ రాంపల్లి గ్రామం లో నూతనంగా నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేంద్ర స్థలాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. రఘునాథ స్వామి, నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకు ట్ల చంద్రారెడ్డి లు పరిశీలించారు. మంగళవారం నాగారం మున్సిపాలిటీ రాం పల్లి గ్రామంలోని వార్డ్ నెంబర్ 3 లోని సర్వేనెంబర్ 343లో కేంద్ర, రాష్ట్ర నిధులు ఒక్క కోటి నలభై మూడు లక్షలతో నిర్మించనున్న పట్టణ ఆరోగ్య కేం ద్రం స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రా రెడ్డి మాట్లాడు తూ.. ప్రజల సౌకర్యార్థం పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని నూతనంగా నిర్మిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, మున్సిప ల్ కమిషనర్ రాజేంద్ర కుమార్,డీఈఈ సుదర్శనం రఘు, పాల్గొన్నారు.

# ఎలాంటి నిర్మాణాలకైనా నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వాలి





జిల్లా పంచాయతీ రాజ్ అధికారులతో శిక్షణ శిబిరంను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం, శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్యేక అధికారులు

మొదటి పేజి తరువాయి

తల దూరుస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ హెచ్చరించారు.మంగళ వారం నాడు జిల్లా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జరిగిన గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారుల శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతం మాట్లాడుతూ... సర్పంచుల పదవీకాలం ముగిసినందున ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 61 గ్రామ పంచాయతీలకు, జిల్లా అధికారులను,మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించడం జరిగిందని, వీరు బాధ్యతలు కూడా స్వీకరించారని తెలిపారు. గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు అందరు నూతన పంచాయితీరాజ్ యాక్ట్ 2018 పై స్పష్టమైన అవగాహన పొందాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలను సక్రమంగా నిర్వహించే గురుతర బాధ్యత ప్రత్యేక అధికారులపై ఉంచిందని జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు.గ్రామ పంచాయతీ నిర్వహణను ప్రతిష్టాత్మకం గా తీసుకోవాలని ,గ్రామ పంచాయతీల సక్రమ నిర్వహణకు సీనియర్ అధికారులను సైతం గ్రామపంచాయతీ అధికారులుగా నియమించడం జరిగిందని, ప్రత్యేక అధికారులు సర్పంచుల కన్నా ఇంకా జాగ్రత్తగా గ్రామపంచాయతీల విధులు నిర్వహించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు ప్రత్యేక అధికారులుగా నియామకం అయినందున పంచాయితీ శాఖ అధికారాలు, విధులు తెలుసుకోవాలని, క్షేత్ర స్థాయిలో పనులు జరిగేలా పర్యవేక్షించాలని తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా వివిధ దశలలో వున్న అభివృద్ధి పనులు పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. మౌళిక సదుపాయాల కల్పనతో పాటు గ్రామాలలోని యువతను అభివృద్ధి పనులలో భాగస్వామ్యం చేయాలని జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు. పంచాయితీ రాజ్ చట్టంలో సూచించిన విధంగా క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనులు నిర్వహించాలని, గ్రామ పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది సమన్వయంతో ప్రజల అవసరాలను తీర్చాలని, గ్రామాభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ప్రతి రెండు నెలలకు జరిగే గ్రామ సభలకు ప్రత్యేక అధికారులు అధ్యక్షత వహించి ఆదాయ వ్యయాలపై సమీక్షించాలని, గ్రామాభివృద్ధి ప్రణాళికల రూపొందించి గ్రామ సర్పంచ్ పోర్టల్ లో నమోదు చేయాలని, 100 శాతం ఇంటి పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మేడ్చల్ జిల్లా హైదరాబాద్‌కి దగరగా వుంది అభివృద్ధి చాల వేగవంతముగా ఉంటుంది కావునా గ్రామపంచా యతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మండల కేంద్రాలు, మేజర్ గ్రామపంచాయతీలలో భూములను కాపాడటం లో ప్రత్యేక దృష్టి సారించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామ పంచాయితీల ఆస్తులను పరిరక్షించాలని,హెచ్ఎండీఏ లే ఔవుట్లను పరిశీలించాలని, నిబంధనల ప్రకారమే భవన నిర్మాణాలకు అనుమతుల ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గౌతం తెలిపారు. ఉపాధి హామీలో గ్రామాల అవసరాలకు అనుగుణంగా ఎక్కువ పనులు చేపట్టేలా, ఎక్కువ మందికి పనులు కల్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ సంబంధించిన 7 రిజిష్టర్లు సక్రమంగా నిర్వహించబడేలా చూడాలని, అలాగే గ్రామ పంచాయితీలలో జరిగిన పనులకు సంబంధించి రికార్డులు ఆడిట్ చేయించాలని, ప్రతి నెలా సిబ్బంది జీతాలు, సిసి బిల్లులు, ట్రాక్టర్, ట్రాలీ పేమెంట్స్ చెల్లించేలా చూడాలని తెలిపారు. గ్రామ పంచాయితీల ఆదాయ మార్గాలను పరిరక్షించాలని, రిజీష్టర్స్ నిర్వహించాలని, వచ్చే నిధులలో పారిశుద్యం, తాగునీటిపై నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలని తెలిపారు. గ్రామ పంచాయితీల నిర్వహణలో భాగంగా నీటి సరఫరా, పారిశుధ్యం, గ్రీవెన్స్, టాక్స్ కలెక్షన్స్, బడ్జెట్ తదితర రిజిష్టర్లను పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గౌతం అధికారులకు సూచించారు.జిల్లా పరిషత్ సీఈవో దేవ సహాయం, పంచాయతీరాజ్ చట్టం, స్టాండింగ్ కమిటీలు, ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు, సమావేశాల నిర్వహణ, పంచాయతీ కార్యదర్శులు బాధ్యతలు, విధులు,హెచ్ఎండిఏ లేఅవుట్ల , సెగ్రిగేషన్ షెడ్ల నిర్వహణ ,తదితర అంశాలపై కూలంకషంగా వివరించారు.. ఈ కార్యక్రమం లో ముందుగా గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులకు పంచాయితీ రాజ్ చట్టం 2018, విధులు, బాధత్యలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దేవసహాయం, డీపీవో రమణమూర్తి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారిణి పద్మజారాణి, గ్రామ పంచాయితీల ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రథమిక సౌకర్యాలు కల్పించాలి

మొదటి పేజి తరువాయి... పల్లె ప్రగతిలో భాగంగా పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, కంపోజ్ షెడ్డుల నిర్వహణపై కూడా అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. ఆదాయ వనరులను సమకూర్చుకునేందుకు ఫిబ్రవరి 28 లోపు ఆస్తి పన్నులు వసూలు చేసే దిశగా కృషి చేయాలని ఆయన కోరారు.

**★ఫిబ్రవరి 7 నుండి 14 వరకు పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్.....**

ఫిబ్రవరి 7 నుండి 14 వరకు పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, వారం రోజులపాటు ప్రత్యేక అధికారులు గ్రామాల్లో ఉండి ప్రజల సమస్యలపై అవగాహన కల్పించుకొని పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రత్యేక డ్రైవ్ లో భాగంగా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టిని సారించి మురుగు కాలువల్లో నీటి నిల్వ ఉండకుండా పనులు చేపడుతూ ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. నీటి ట్యాంకుల వద్ద ఓవర్ ఫ్లో వాటర్ నిలువ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. తడి , పొడి చెత్తను వేరుగా సేకరించి రీసైక్లింగ్ చేసేలా చూడాలన్నారు.

**★59 కోట్లతో 766 సిసి రోడ్లను చేపట్టాలి.....**

జిల్లాలో 59 కోట్లతో మంజూరైన 766 సీసీ రోడ్ల పనులను ఫిబ్రవరి 15 లోపు గ్రౌండింగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రణాళికాబద్ధంగా రోడ్ల పనులను చేపట్టి ఫిబ్రవరి నెలలోపు పనులు పూర్తయ్యేలా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు.

**★ఎన్ఆర్ఈజీఎస్ పనులు పెద్ద ఎత్తున చేపట్టాలి.....**జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు ఉపయోగపడే విధంగా పెద్ద ఎత్తున చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. పథకం ద్వారా 265 రకాల పనులు చేపట్టేందుకు అవకాశాలు ఉన్నందున గ్రామాలకు అవసరమయ్యే వాటిని మంజూరు చేసుకుని పనులు చేపట్టాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచే దిశగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. గ్రామాలకు అనుసంధాన రోడ్ల వేసే దిశగా ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్,జడ్పి సీఈవో జానకి రెడ్డి, డిపిఓ తరుణ్ కుమార్, డిఆర్డిఓ కృష్ణన్, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఉమేష్, మిషన్ భగీరథ ఇఇ బాబు శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## వికారాబాద్‌లో పలువురు ఎస్ఐల బదిలీలు

మొదటి పేజి తరువాయి

వికారాబాద్ వీఆర్‌లో ఉన్న ఎస్ఐ వి.రమేష్‌ను బషీరాబాద్ ఎస్ఐగా,బషీరాబాద్ ఎస్ఐగా పనిచేస్తున్న పి.వేణుగోపాల్ గౌడ్‌ను ధారూర్ ఎస్ఐగా,ధారూర్ ఎస్ఐగా పనిచేస్తున్న ఎం.సంతోష్ కుమార్‌ను పరిగి ఎస్ఐగా బదిలీ చేసినట్లు చెప్పారు.పరిగి ఎస్ఐగా పనిచేస్తున్న జి.వి.సత్యనారాయణను వికారాబాద్ వీఆర్‌కు బదిలీ చేసినట్లు తెలిపారు.

## ఏయూలో డీప్ డైవ్ ఇన్ మెషిన్ లెర్నింగ్



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి, 06):మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివర్సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విభాగ ఆధ్వర్యంలో డీప్ డైవ్ ఇన్ మెషిన్ లెర్నింగ్ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఐ ట్రిబుల్ ఈ, సిఐఎస్ సహకారంతో మెటావర్స్ క్లబ్ నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని క్లబ్ లీడ్ డేటా సైన్స్ రిసోర్స్ పర్సన్ అబ్దుల్ కుద్దూస్ తో కలిసి యూనివర్సిటీ ప్రొఫెసర్ వి. విజయ్ కుమార్, హెచ్ఓడి డాక్టర్ ఎ. మల్లికార్జున రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మిషన్ లెర్నింగ్ పై వర్క్ షాప్ లలో పాల్గొని వాస్తవ ప్రపంచ అప్లికేషన్లలో మెషిన్ లర్నింగ్ అల్గారితం పాత్రను అర్థం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవెంట్ కోఆర్డినేటర్లు ఎస్ దీపిక, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం తృప్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## డీసీసీబీ సమావేశంలో పాల్గొన్న మెట్లకుంట పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ



పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణను సన్మానిస్తున్న జిల్లా డీసీసీబీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 6): మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన డీసీసీబీ యంసీ సమావేశంలో బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణను జిల్లా డీసీసీబీ ఉపాధ్యక్షుడు వెంకటయ్య, డైరెక్టర్‌లు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మోమినాపూర్ నర్సిములు, పీఏసీఎస్ చైర్మన్‌లు, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

## వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు



వరి పంట పొలాలను పరిశీలిస్తున్న వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 6): బొంరాస్‌పేట్ మండలంలోని మెట్లకుంట, బురాన్‌పూర్ గ్రామాల్లో రైతులు సాగు చేసిన వరి పంటలను ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటి వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్‌బాబు, ఏరువాక కేంద్రం తాండూర్ కో ఆర్డినేటర్ లక్ష్మణ్ మంగళవారం సందర్శించారు. వరిలో కాండం తొలుచు పురుగు ఎక్కువగా ఉండటం గమనించి నివారణ కోసం రైతులకు సలహాలు, సూచనలు చేశారు. వరి పొలాల్లో నాచు నివారణకు 25 కిలోల యూరియాకు స్ప్రింట్ 100 గ్రాములు కలిపి ఎకరాకు వేసుకోవాలని రైతులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బొంరాస్‌పేట్ వ్యవసాయ శాఖ అధికారి తిప్పేస్వామి, ఏఈవో భార్గవి, సుదర్శన్‌రెడ్డి, సూర్యప్రకాశ్, రైతులు సత్తయ్య, రామక్రిష్ణ, గోపాల్, మల్లేశం, చిన్న సత్తయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలకు నిరసన

### యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 6): సీఎం రేవంత్‌రెడ్డిపై చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ వ్యాఖ్యలను యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చేవేళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ యం.కృష్ణంరాజు తీవ్రంగా ఖండించారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల్లో ఓటమిని జీర్ణించుకోలేక బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునే ది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, ఎస్టీ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు తార్యానాయక్, ఆసిఫ్‌ఖాన్, భీమారాజ్, లక్ష్మణ్, రాజునాయక్, షాకీర్, నర్సింహా, యాదిరెడ్డి, సమరసింహారెడ్డి పాల్గొన్నారు.



# నేవీ రాడార్ స్టేషన్ అనుమతులను ఇవ్వొద్దు

**● ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే కాంగ్రెస్ నాయకుల జులుం ● ఈ ప్రాంత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఎమ్మెల్యే నడుచుకోవాలి ● బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ పటేల్**



సమావేశంలో మాట్లాడుతున్న బీజేపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ పటేల్.

పూడూరు మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః నేవీ రాడార్ స్టేషన్ ను ఆపాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వినతిపత్రం ఇవ్వడానికి వస్తే కాంగ్రెస్ నాయకులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్ పటేల్ అన్నారు. ఈ విషయమై మండల కేంద్రంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడానికి రక్షించడానికి ముందుంటానని అన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నేవీ రాడార్ స్టేషన్ను ఈ ప్రాంతంలో ప్రజలు వ్యతిరేకిస్తున్నారని ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే కాంగ్రెస్ కార్యకర్తలు గుండాలుగ వ్యవహరించి అడ్డుకోవడం ఏమిటని మండిపడ్డారు. నేవీ రాడర్ స్టేషన్ తో మానవ మనుగడకు ముప్పుందని శాస్త్రవేత్తలు పర్యావరణం నిపుణులు చెప్తుంటే ఎమ్మెల్యే కు ఎందుకు అంతగా అత్యుత్సాహం అని ప్రశ్నించారు. గతంలో గౌతఃపురం అనే గ్రామం ఉండేదని మోక్రంజా అనే వ్యక్తి పేరు మీద భూమి ఉందని ఈ భూమి ఎంత లావుని భూమి కాదని పట్టా భూమిని అవసరమైతే రికార్డులు చెక్ చేసుకోవాలని సూచించారు. అనుమతులు ఇవ్వవద్దని ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇవ్వడానికి వస్తే అప్రజాస్వామి కంగా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. ఎమ్మెల్యేకు నేవీ రాడర్ స్టేషన్ పై ఉన్న ప్రేమ ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యం పైన ఎందుకు లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కసారిగా నేవీ రాడర్కు 2900 ఎకరాల భూమిని అప్పగించి ఈ ప్రాంత ప్రజలను రోడ్డున పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం పునరాలోచించి నేవీ రాడర్ను వెనక్కి తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేసి భూమిని పేదలకు పంచడానికి కార్యచరణ సిద్ధం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నేవీపై ఉన్న అనుమతులను ఉపసంహరించుకొని ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రభుత్వాన్ని జిల్లా యంత్రాంగం గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు జరగబోయే లాభనష్టాలను ప్రజాకోర్టులో వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగయ్య బుచ్చన్న సుభాన్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరి

**● మండల వైద్యాధికారి మాధురి..**
**● కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్ర ప్రకాష్**



సమావేశంలో మాట్లాడుతున్న వైద్య అధికారి మాధురి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ఃనులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రం తప్పనిసరి అని మండల వైద్యాధికారి మాధురి, కమ్యూనిటీ హెల్త్ అధికారి చంద్రప్రకాష్ అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశకార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, సూపర్వైజర్, సిబ్బందికి శిక్షణ శిభిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఈనెల 12న అంగాన్వాడి సెంటర్స్, ప్రభుత్వ స్కూల్స్, కాలేజ్, ప్రైవేట్ స్కూల్ లలో ఆల్బెండజోల్ టాబ్లెట్స్ వేయడం జరుగుతుందని అన్నారు. ఉమ్మడి కుల్కచర్ల మండల వ్యాప్తంగా మొత్తం 14119 మంది పిల్లలు ఉన్నారని, వీరిలో ఆడపిల్లలు 7064 మంది మగపిల్లలు 7055 మంది ఉన్నారని చెప్పారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం వల్ల రక్తహీనత నుండి బయట పడటం, చదువు పట్ల ఏకాగ్రత కల్పించడం, పోషకాహర లోపం నుండి బయటపడటం, ఆకలి కావడం లాంటి లాభాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రాసి ఆఫీసర్ హరిత, వైద్య సిబ్బంది రత్నలత, సూపర్వైజర్స్ విజయలక్ష్మి, యాదమ్మ, స్టాఫ్ నర్స్ ఫాతిమా, హెల్త్ అసిస్టెంట్స్ వెంకటయ్య, అంజు, ఏఎన్ఎం సుజాత, రత్నమ్మ, వెంకటమ్మ, జంగమ్మ, సుజాత, మంగమ్మ, భారతమ్మ, శ్రీలత, జ్యోతి, మైబమ్మ, ఫార్మసిస్ట్ రమేష్, నవీన్, ప్రశాంత్, శ్రీనివాస్, లింగమ్మ, తదితరులు ఉన్నారు.



.సమావేశంకు హాజరైన వైద్య సిబ్బంది.

# సేంద్రియ వ్యవసాయం రైతులకు ఎంతో మేలు

**● కిసాన్ మేళాలో పాల్గొన్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి

పూడూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః వ్యవసాయ అధికారుల సూచనలు సలహాల మేరకు సేంద్రియ ఎరువులు వాడి రైతులు అధిక దిగుబడులు సాధించాలని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో సేంద్రియ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ ఇఫ్కో ఆధ్వర్యంలో కిసాన్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ పరిశోధన సంస్థలు ఐసిఏఆర్, సిఆర్ఐడిఏ, జెసిఏఆర్, ఐఐఎంఆర్, రాసి తదితర సంస్థలు పరిశోధన అంశాలను ఉత్పత్తులను స్టాల్స్ రూపంలో ప్రదర్శించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు కిసాన్ మేళా కార్యక్రమంలో పాల్గొని స్టాల్స్ ని తిలకించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రైతులు అధునాతన పద్ధతులతో శాస్త్రవేత్తలు వ్యవసాయ అధికారులు చూపించే విధంగా పంటలను పండించాలని అన్నారు. క్రిమిసంహారక మందులు వాడకాన్ని తగ్గించి పంట మార్పిడి చేయాలని సూచించారు. వ్యవసాయ రంగం యొక్క ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిర్మల డాక్టర్ నర్సింలు, డాక్టర్ సంజీవరెడ్డి, డాక్టర్ ఎజికే డిహెచ్ఓ చక్రపాణి, హెచ్ ఓ వైజయంతి, వెటర్నరీ డిఎం అనిల్, శ్వేత ,జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్, తాసిల్దార్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి తులసీరామ్ ,ఏఈఓ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సురేందర్, సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, నాయకులు రఘునాథ్ రెడ్డి, పెంటయ్య, ఎంపీటీసీ సల్మా తాజుద్దీన్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై ఫిర్యాదు



పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం.

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అణిచిత వ్యాఖ్యలు చేసినందుకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో మోమిన్ పెట్ పోలీస్ స్టేషన్లో ఎస్సై విట్టల్ రెడ్డికి ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ రెడ్డి, సురేందర్, సిరాజుద్దీన్, పరమయ్య, వేమారెడ్డి, మహేందర్ చారి, బాల్‌రెడ్డి, ఎజాజ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్ దిష్టిబొమ్మ దగ్ధం



దిష్టిబొమ్మ దగ్దం చేస్తున్న దృశ్యం.

దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ చేసిన అనుచితమైన వ్యాఖ్యలను ఖండిస్తూ దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాల్క సుమన్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకట్ రావు మాట్లాడుతూ బాల్క సుమన్ మదమెక్కిన ఆంబోతులా ఒళ్ళు కొవ్వెక్కి ఇస్తానుసారంగా అసభ్య పదజాలంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే అసభ్య పదజాలంతో మాట్లాడితే చెప్పులతో దేహశుద్ధి చేయాల్సి వస్తుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బానిస కుక్క కెసిఆర్ తిని పడేసిన ఎంగిలి బొక్కలు నాకే బాల్క సుమన్‌కు రేవంత్ రెడ్డిపై మాట్లాడే అర్హత లేదని అన్నారు. రేపటి నుంచి యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో లక్షలాదిమంది కార్యకర్తలు నిన్ను చుట్టుముట్టి నీకు దేహశుద్ధి చేస్తామని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై ఎవరైనా సరే భవిష్యత్తులో ఇటువంటి చర్యలు పునరావృత్తమైతే పండబెట్టి తొక్కుతామని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్రావు జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు బోడి వెంకట్ రెడ్డి ఎంపీటీసీ మంజల దస్తప్ప కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగం వీరన్న సుదర్శన్ రెడ్డి సత్యపాల్ భీమ్ రెడ్డి షకీల్ యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ షఫీ సూరారం సాయిలు వలిగిరి మహిపాల్ కొంకల్ నర్సింలు బొల్లం రామ్ రెడ్డి నక్క నరేష్ హరీశ్వర్ రెడ్డి చెట్టు కింది అశోక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బల్కాసుమన్ కేసీఆర్ పెంపుడు కుక్క

**● కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి**



వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః మాజీ ఎమ్మెల్యే బల్కాసుమన్ కేసీఆర్ పెంపుడు కుక్క అని వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఫైర్ అయ్యారు. మంగళవారం స్పీకర్‌గడ్డం ప్రసాద్ కుమారి నివాసంలో విలేఖర్లు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

ఈ నెల 5న మంచిర్యా లలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో విషపదజ్వాలంతో మాట్లాడరని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని చెప్పుతో కొట్టాలని అనడం సిగ్గు చేటని అన్నారు. మరోసారి ఈ మాట అంటే నాలుక కోసామని హెచ్చరించారు. బల్కాసుమన్ దళిత ద్రోహి అని మండిపడ్డారు. ఉస్మానియాలో చదవిన అతను రోడ్డు మీద తరిగే వ్యక్తి లాగా మాట్లాడుతు న్నాడని అన్నారు. తెలంగాణలో 119 నియోజక వర్గాలలో ఎక్కడ తిరిగి నా కాంగ్రెస్ నాయకులు అడ్డు కొని అతని భరతం పడతమన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని చెప్పుతా కొడతానని అనడం సిగ్గులేని తనం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బిక్షతోనే అతను ఎమ్మెల్యే, ఎంపి అయ్యాడని అలాంటి కాంగ్రెస్ పార్టీ ని దూషించడం సరైన పద్ధతి కాదన్నారు. వెంటనే సీఎం రేవంత్‌రెడ్డికి క్షమాపణ చెప్పాలని మ రోసారి కాంగ్రెస్ నాయకులపై దుర్భాషలాడితే అతనిపై కాంగ్రెస్ నాయకులపై దండయాత్ర చేయవాల్సి వస్తుందన్నారు. అధికారం కోల్పోయిన బాధలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడాలని లేనిపక్షంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులను ఎక్కడిక క్కడ అడ్డుకొని ఊరికిచ్చి కొట్టే పరిస్థితి వస్తుందని హెచ్చరి ంచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు. సత్యనారాయణ, కిషన్ నాయక్, రవీందర్, రమేష్ కూమర్, రాజు, కౌన్సిలర్‌లు వేణుగోపాల్ రెడ్డి, మురళి, చందర్ నాయక్, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, ముక్తార్ షరీఫ్, జంగయ్య, యాదగిరి, రత్నం, మల్లేశం, రహీం, నర్సి ములు, బుచ్చయ్య, లక్ష్మణ్, రహీం,రవి, ప్రవీణ్, విజయ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాండూరుకు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి రాక

**● శుభ కార్యాల్లో పాల్గొననున్న పైలెట్**



తాండూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 06)ః తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి నేడు బుదవారం నాడు తాండూరు రానున్నారు పట్టణంతో పాటు వివిధ మండలాల పరిధిలో జరుగనున్న శుభ కార్యక్రమాలతో పాటు వివిధ ప్రోగ్రామ్స్‌లో పాల్గొననున్నారు. ఉదయం పూట పది గంటల ప్రాంతంలో పైలెట్ రోహిత్ రెడ్డి పట్టణంలోనీ తమ నివాసానికి చేరుకొని పార్టీ నేతలు కార్యకర్తలతో ముచటించనున్నరు.

# సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

● సిఎం రేవంత్ రెడ్డికి బాల్క సుమన్ బహిరంగ క్షమాపణ చెప్పాలి ● బాల్కసుమన్ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసిన బాల్క సుమన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొత్త సుశాంత్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉప్పల్ బస్ డిపో ఎదురుగా యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో మాజీ బిఆర్ఎస్ ఎమ్మెల్యే బాల్క సుమన్ దిష్టి బొమ్మ ను దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని అసభ్య కరంగా మాట్లాడటం సరికాదని అన్నారు. ఇకపై దిగజారిన మాటలు మాట్లాడితే ఏకంగా తన ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రజారంజక పాలన అందిస్తుంటే బి ఆర్ ఎస్ నాయకులకు మిగ్గుడు పడుతాలేదని అందుకే మాటలతో ఎదురు దాడి చేయడం ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ కి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.అనంతరం మేడిపల్లి పోలీస్ స్టేషన్‌లో బాల్క సుమన్ పై పిర్యాదు చేయడం జరిగిందిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, ప్రభాకర్ రెడ్డి, దర్గా సుధాకర్ రెడ్డి, జంగాచారి, సురేందర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, పవన్ గౌడ్, మజహర్, కవిడె కుమార్, నాగరాజు, మణిరాం నాయక్, జైహింద్, నర్సింహా రెడ్డి, కే. కుమార్, సునిల్, దుర్గ, అలుగువెల్లి సుదర్శన్ రెడ్డి, భరత్, గణేష్ నాయక్, సుధీర్, సాయిరాం, ఉదయ్ రాజ్ గౌడ్, జలగం శరత్ గౌడ్, మహేష్, ప్రభంజన్, అర్జున్, శ్రవణ్, వంశీ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.



# బాల్క సుమన్‌ని అరెస్టు చేసి శిక్షించాలి

● గత పదేళ్ల అధికారంలో ఉండి ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్ఎస్
● యాలాల్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అయ్యగాళ్ల భీమయ్య



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ చేసిన వ్యాఖ్యలను మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు అయ్యగాళ్ల భీమయ్య తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ బిఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డిగురించి మాట్లడుతూ చెప్పు చూయిస్తూ అసభ్యకర మాటలతో మాట్లాడడం సరైనది కాదని అన్నారు. త్వరలోకాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు బాల్క సుమన్‌కు తగిన శాస్తి చేయడం ఖాయమని, తద్వారా అందరికి అర్థమవుతుందన్నారు. మరోవైపు గత 10 సంవత్సరాల కాలంలో బీఆర్ ఎస్ అధికారంలో ఉండి..2014, 2018 ఆయా సంవత్సరాలలో ప్రజలకు ఇచ్చిన హామీలను తీర్చకుండా నీరు గార్చిందని ధ్వజమెత్తారు. సిఎం పై బాల్క సుమన్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల .. వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని ఈ సందర్భంగా భీమయ్య డిమాండ్ చేశారు.

# ఖరీఫ్ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు రైతుల నుంచి 44వేల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

● రైస్ మిల్లర్లు ధాన్యం రీసైక్లింగ్‌కు పాల్పడితే వారిపై క్రిమినల్ చర్యలు ● జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్



సమావేశంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి06)ః ఖరీఫ్ సీజన్ 2023-24 లో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుండి సేకరించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. మంగళవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో రైస్ మిల్లర్లతో సిఎంఆర్ ధాన్యాన్ని ఎఫ్‌సిఐ కు వెంటనే డెలివరీ చేసే అంశంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన వరి ధాన్యాన్ని జిల్లాలోని 27 రైస్ మిల్లర్లకు సీఎంఆర్ కొరకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి ధాన్యాన్ని వెంటనే ఎఫ్ సి ఐ కు డెలివరీ చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. రైస్ మిల్లర్లు తమ మిల్లింగ్ సామర్థ్యం ప్రకారం ప్రతిరోజు సిఎంఆర్ రైస్ డెలివరీ చేయాలని సూచించారు.ఇట్టి ధాన్యాన్ని ఎవరైనా రైస్ మిల్లర్లు రీసైక్లింగ్ కు పాల్పడితే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



సమావేశంలో పాల్గొన్న రైస్ మిల్లర్లు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు అందరు మిల్లర్లు 2023-24 సంవత్సరమునకు సంబంధించిన కాస్టమ్ మిల్లింగ్ రైస్ ను వెంటనే డెలివరీ చేయాలని ఆయన ఆదేశించారు. పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారులు ప్రతిరోజు మిల్లులలో ధాన్యాన్ని తనిఖీ చేసి వెంటనే ఎఫ్ సి ఐ కు విడుదల చేసే విధంగా చర్యలు చేపట్టి నివేదికలో అందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి రాజేశ్వర్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ కొండలరావు, పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలి

● కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



బాల్క సుమన్ ను అరెస్ట్ చేయాలని కోటిపల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

కోట్‌పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండిపడ్డారు. ఈ విషయమై కోటపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు బాల్క సుమన్ అరెస్టు చేయాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ.... చెన్నూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాల్కా సుమన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని, స్థాయిని మించి మాట్లాడి తే ఊరుకునేది లేదని, ముఖ్యమంత్రి అని చూడకుండా పరుష పదజాలంతో మాట్లాడడం సరికాదని మండిపడ్డారు. బాల్క సుమన్ను వెంటనే అరెస్టు చేసి చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకులు కోరారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తాం

● మార్చి నెలలో లబ్ధిదారులకు రూ.500 లకే గ్యాస్ పంపిణీ
● తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
● 122 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి06)ఃకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దళారుల వ్యవస్థ లేకుండా, ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతు వేదిక లో తహశీల్దార్ కిషన్ ఆధ్వర్యంలో కళ్యాణి లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ను ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామ ని అన్నారు. ఎన్నికల ముందుఇచ్చిన హామీలలో భాగంగా 6 గ్యారంటీల పథకాలను ప్రభుత్వం అమలు చేసేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. మార్చి నెలలో అర్హులైన లబ్ధిదారులకు రూ.500లకే గ్యాస్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మండలంలో షాది ముబారక్, కళ్యాణి లక్ష్మి 122 మంది లబ్ధిదారులకు గాను 1 కోటి 22 లక్షల 14వేల152 రూపాయల చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనురాధ రమేష్, జడ్పిటిసి ధారాసింగ్, వైస్ ఎంపీపీ మధులత శ్రీనివాస్ చారి, కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్ము మానెమ్మ, ఎంపిటిసి శంకర్ నాయక్, ఎంపిటిసి లోంక నీలు,నర్సింలు,కో ఆప్షన్ సభ్యులు నజీర్, రాష్ట్ర మైనార్టీ సెల్ కన్వీనర్ రియాజ్,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శోభారాణి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు న్యాయవాది ఎల్లారెడ్డి, తాండూర్ ఏ బ్లాక్ అధ్యక్షులు లోంకనర్సింలు, మండల పార్టీ అధ్యక్షులు గోపాల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెండ్యాల ప్రవీణ్ కుమార్ గుప్తా, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోళ్ల గోపాల్,కోట్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుజ్జమ్మ,తాండూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జితేందర్ రెడ్డి,ఆర్ఐ రాజిరెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు డైరెక్టర్ నారాయణరెడ్డి,నేతలు మహిపాల్ రెడ్డి,డివై. నర్సింలు, మైపూస్, వివిధ గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్క సుమన్‌పై పరిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



పరిగి పోలిస్ స్టేషన్‌లో బాల్క సుమన్‌పై ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 06)ః రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ మంగళ వారం కాంగ్రెస్ పార్టీ పరిగి మండల అధ్యక్షుడు పరశురామ్ రెడ్డి అధ్వర్యంలో పరిగి పోలీస్ స్టేషన్లో చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పై ఫిర్యాదు చేశారు. వెంటనే బాల్క సుమన్ పై వెంటనే కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం







శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06) : శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం వద్ద ఘనంగా అన్నదానం తుమ్మల కుటుంబ సభ్యులు నిర్వహించారు. మంగళవారం మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి తుమ్మల కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి ఓడి బియ్యం పోసి, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

ఇందులో భాగంగా అల్వాల్ ప్రాంతాని చెందిన తుమ్మల నరేందర్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన భార్య తుమ్మల లక్ష్మి, కుటుంబ సభ్యులు నవ్య, పవన్ రెడ్డి, శామీర్ పేట కు చెందిన వజ్జల స్వరూప కుటుంబ సభ్యులు 25 కేజీల బియ్యం, మంచి నూనె, కూరగాయలు, పశ్చిమగోదావరి జిల్లా పూళ్ళ గ్రామానికి చెందిన వర్దినేడి రంగయ్య, ధనలక్ష్మి దంపతులు అమ్మవారి అన్నదానంలో పరమాన్నం వితరణ చేశారు. అలాగే శామీర్ పేట కు చెందిన దేశం నరేష్ గౌడ్, మేఘన దంపతులు, కూతురు వంట కట్టెలు అందజేశారు. బిజెపి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డితో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు. ఉమ్మడి శామీర్ పేట మండలం కు చెందిన భక్తులు, రాజీవ్ రహదారిపై వెళ్లే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## జుంటుపల్లిలో అలుముకున్న విషాదఛాయలు

- వరి పొలంలో పడి మృతి చెందిన జనార్ధన్ రెడ్డి
- ఆసుపత్రిలో కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): వరిపొలంలో పడి మృతి చెందిన ఘటన యాలాల మండలంపరిధిలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని జుంటుపల్లి గ్రామానికి చెందిన జనార్ధన్ రెడ్డి (45) సంవత్సరాలు భార్య శ్రవణికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తన సొంత వరి పొలంలో సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. జనార్ధన్ రెడ్డి ఎప్పటి లాగానే వరి పొలానికి సొంత బైకుపై వెళుతున్నట్టు కుటుంబ సభ్యులకు తెలిపారు. తిరిగి రాకపోవడంతో వరి పొలం దగ్గరకు వెళ్లి చూడగా జీవితగా జీవిగాపడడంతో వారి కుటుంబ సభ్యులు యాలాల పోలీసులకు సమాచారం అందించారు. ఈ విషయాన్ని తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ శంకర్ మృతదేహాన్ని తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య శ్రావణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శంకర్ తెలిపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు.

## పేద మహిళకు సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 06): భర్త అకాల మరణం కారణంగా అనాధగా మారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ మహిళను సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం అందించి ఆదుకుంది. ఘట్‌కేసర్ పట్టణం లోని బ్రూక్ బాండ్ కాలనీకి చెందిన కిషోర్ లాల్ అకాల మృతి సందర్భంగా ఇద్దరు కూతుర్లు భార్య శైలజ అనాధాలుగా మరి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. విషయం తెలుసుకున్న ఎన్ఎఫ్ సీ నగర్ సన్ రైజ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తమ సంస్థ ద్వారా రూ.10 వేల విలువ గల చెక్కు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వై సుందర్ రావు, ఎం శ్రీకాంత్, దేవానం ద్, సోమయ్య, అనిల్ సింగ్, వీరారెడ్డి, బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులు, పోలీసుల వేధింపులను నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహం ముందు బిజెపి నాయకుడు మహిపాల్ రెడ్డి అర్ధనగ్న ప్రదర్శన

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 06): జడ్పీ చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ కౌన్సిలర్ బొక్క సంగీత భర్త ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎస్సై అశోక్ రెడ్డి వేధింపులు, అక్రమ కేసులకు నిరసనగా ఘట్‌కేసర్ కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు సి బిఎఫ్ సి సభ్యులు కొమ్మిడి మైపాల్ రెడ్డి మంగళవారం ఘట్‌కేసర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు అర్ధనగ్న ప్రదర్శనతో బైఠాయించి నిరసన తెలిపారు. అక్కడికి పోలీసులు చేరుకొని ఆయనను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్లోనూ మహిపాల్ రెడ్డి నిరాహార దీక్ష చేపట్టారు. మహిపాల్ రెడ్డికి ఎంపీటీసీ శోభారాణి, బిజెపి కార్యకర్తలు మద్దతు తెలిపారు.





ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 06)ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రి లో కానిస్టేబుల్ అభ్యర్థులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల ప్రక్రియ ను జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ టి. రఘునాథ స్వామి ఆసుపత్రి సూపరిండెంట్ కోటియా నాయక్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు.

## తిరుపతిలో మొక్కు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు



కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 6): కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి సీఎం కావడంతో కొడంగల్ మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కట్టెల రాములు మొక్కు చెల్లించుకున్నారు. పార్టీ నాయకులు సంజీవ్, శ్రీశైలం తదితరులతో కలిసి మంగళవారం తిరుపతిలో శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనంతో మొక్కు చెల్లించుకున్నట్లు ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి సీఎం అయితే తాను తిరుపతిలో మొక్కు చెల్లించుకుంటానని మొక్కుకున్నట్లు తెలిపారు.

## పరిగి ఎస్ఐ బదిలీ...

★ కొత్తగా భాద్యతలు చేపట్టనున్న సంతోష్ కుమార్

పరిగి మేజర్ న్యూస్ (జనవరి 06): పరిగి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ బదిలీ అయ్యారు. వికారాబాద్ జిల్లాలో మంగళ వారం పలువురు ఎస్ఐలు బదిలీ అయ్యారు. వీరిలో పరిగి ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సత్యనారాయణ వికారాబాద్ వీ ఆర్ కు బదిలీ అయ్యారు. ధరూర్ ఎస్సైగా పని చేస్తున్న సంతోష్ కుమార్ పరిగికి బదిలీ పై చేశారు. త్వరలో పరిగి ఎస్ఐగా సంతోష్ కుమార్ భాద్యతలు చేపట్టనున్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలి



విలేకరులతో మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 6): రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు అత్యధిక సీట్లు కేటాయించాలని నారాయణపేట జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు గొల్ల నర్సిములుయాదవ్, వికారాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రసిడెంట్ వీ.రవీంద్రచారి డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలను రాజకీయ పార్టీలు కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని, రాజకీయంగా ఎదిగేందుకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సీట్లు కేటాయించాలన్నారు. సమావేశంలో బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు భీమారాజ్, నాయకులు తమ్మలి భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ నగర్ ఎంపీ టికెట్ ముదిరాజ్‌లకే కేటాయించాలి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06): దౌల్తబాద్ మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం అధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఎంపీ స్థానన్ని రానున్న లోక్ సభ ఎన్నికల్లో బీసీలకు ఇవ్వాలని పలు బీసీ సంఘు నాయకులు డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా బీసీ సంఘం నాయకులు మాట్లాడుతూ మహబూబ్ నగర్ జిల్లా ఎంపీ టికెట్ ను బిజేపీ సీనియర్ నేత బీసీ నాయకుడు భాజపా రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్ కే కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం నారాయణ పేట జిల్లా అధ్యక్షులు గొల్ల నరసింహులు యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వెంకటయ్య, బగ్గప్ప, సంతోష్ కుమార్, అశోక్, భీమ్ శంకర్, గౌతమ్ గౌడ్, రాము, రాకేష్, రోషన్ , కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తాండూరు సెగ్మెంట్‌కు 13 కోట్ల రూపాయలు మంజూరు

- ఒక్కొక్క మండలంకు మూడు కోట్లు
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 06)ః తాండూరు నియెజక వర్గంలోని వివిధ మండలాలకు మొత్తం పదమూడు కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయి ఇందులో తాండూరు, బషీరాబాద్, యలాల, పెద్ద మూల్, మండ లాలకు మూడు కోట్ల రూపాయల చొప్పున మంజూరు కాగా కోట్ పల్లీ మండలంకు ఒక్క కోటి రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ నిధులు ఎన్ఆర్జీఎస్ ద్వారా మంజూ



రు అయ్యాయి ఇందుకు సంబంధించి పనులను వెంటనే చేపట్టాలి అని అందుకు గాను అధికారుల కు ఆదేశాలు ఇచ్చినట్లు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మంగళవారం నాడు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అధికారుల ద్వారా వెంటనే తీర్మానాలు తీసుకొని పనులు చేపట్టాలని ఆయన అన్నారు. అదికారులు కుడా వెంటనే గ్రామాల్లోకి వెళ్లి పనులను ప్రారంభించాలని ఆయన చెప్పారు.

# గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల సమీక్ష సమావేశం

- గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక కార్యచరణ అమలు
- ఎంపీడీవో రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

బషీరాబాద్ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ః బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రత్యేక అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన సర్పంచుల పదవి కాలం ముగినందున మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఈ నెల రెండవ తేదీ నుండి ప్రత్యేక అధికారుల బాధ్యతలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయితీకి జిల్లా స్థాయి మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులు నియమించడం జరిగిందని గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులను సిబ్బందితో సమన్వయం చేసుకొని పని చేసే విధంగా ప్రత్యేక అధికారులకు బాధ్యతలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.

ప్రజలకు వేసవిలో త్రాగునీటి ఎలాంటి ఇబ్బందులు పడకుండా కార్యాచరణ రూపొందించి ప్రణాళిక బద్ధంగా అమలు చేసే విధంగా గ్రామ నీటి సరఫరా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రతి కుటుంబానికి మిషన్ భగీరథ త్రాగునీరు ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు. గ్రామపంచాయతీలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులను వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు ఉపాధి హామీ కూలీల శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

త్రాగునీటి పారిశుద్ధ్యం నర్సరీల నిర్వహణ మొక్కలు సంరక్షణ డంపింగ్ యార్డ్ నిర్వహణ వైకుంఠధామాల అభివృద్ధి సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయతీలలో ఈనెల 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో యువత ప్రజలు ప్రజాప్రతి నిధులు భాగ్యస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు తహసిల్దార్ వెంకటస్వామి, డిప్యూటీ తాసిల్దార్ వెంకటేష్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ సేవలు మరవలేనివి



సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానించిన గ్రామస్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 6): ఐదేళ్ల పాటు గ్రామ అభివృద్ధికి సర్పంచ్ చేసిన సేవలు రవలేనివని గ్రామస్థులు అన్నారు. మంగళవారం కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ సర్పంచ్ వడ్ల నాగమణి నర్సిములుచారి పదవీ కాలం ముగియడంతో పాలక వర్గ సభ్యులను గ్రామస్థులు పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తలారి నవిత, వెంకట్ ముదిరాజ్, గ్రామస్థులు వడ్ల నర్సింహులు చారి, ప్రభాకర్‌గౌడ్, పి.రాజ శేఖర్‌రెడ్డి, వీ.సురేంద్రచారి, రాయికోటి నర్సిరెడ్డి, బోయిని కిష్టప్ప ముదిరాజ్, రాయికోటి వెంకట్‌రెడ్డి, మాసనూరు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్‌పై కేసు నమోదుచేయాలి వెంటనే అరుస్టుచేయాలి. పార్టీ అద్యక్షులు.రవిందర్.




యస్.ఐ శ్రీధర్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్‌నాయకులు

మర్పల్లి మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి06)మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్ సి.ఎం రేవంత్‌రెడ్డిపైఅనుచిత వాఖ్యలు చేసి బూతుమాటలు తిడుతూ రెచ్చిపోయిన ఆయనపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలనీ మర్పల్లి కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు యు.రవిందర్, ఖలీమొద్దీన్‌రాచన్న, రఫి,జనార్దన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి సాయిబాబ,శ్రీనవాస్‌రెడ్డి,మహిపాల్,పి.శ్రీనీవాస్‌లు మర్పల్లి యస్.ఐ కి మంగళవారము ఫిర్యాదు చేశారు.ఈసందర్భంగా వారు మాటాల్డుతూ సి.ఎం రేవంత్‌రెడిడ ఎన్నికలలో ఇచ్చిన హామీలుఒక్కొటిగా నెరవేరుస్తూ మందు పోతుంటే ఓర్వలేని బారాసా నాయకులు రెచ్చిపోవడంవిడ్డూరం గా ఉందనీ వారు అన్నారు.ఇలా అయితే రాబోయే రోజులలో బిఆర్‌యస్ నాయకలు బట్టలు చింపుకునే పరిస్థితిదాపురిస్తుందనీ వారు తెలిపారు.కాంగ్రెస్ హాయంలో మనుమందు పిచ్చోల్లుగా మారిబట్టలు చింపుకోవడం ఖాయమనీరవిందర్ పేర్కొన్నారు.

# పెద్దేముల్ ఎస్ఐగా కె.గిరి



పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి06)ఃపెద్దేముల్ ఎస్ఐగా కె.గిరి నియమాకం అయ్యారు.ఇది వరకు పెద్దేముల్ ఎస్ఐగా పనిచేసిన కాశీనాథ్ వీఆర్ వికారాబాద్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో చన్గోముల్ ఎస్ఐగా పనిచేస్తున్న కె.గిరి నియమితులయ్యారు.

# సగర సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డ్ సభ్యులకు సన్మానం

- తాండూర్ నియోజకవర్గ సగర సంఘం అధ్యక్షులు అనంతరాం



సన్మానం చేస్తున్న దృశ్యం.

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి06)ఃసగరుల (ఉప్పరి) కులాన్ని ఐక్యతను చాటుకుందామని తాండూర్ నియోజకవర్గం ఉప్పరి సంఘం అధ్యక్షులు అనంతరాం తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని మంబా పూర్ గ్రామంలో గతంలో జరిగిన ఎన్నికల్లో సగర (ఉప్పరి) కులానికి చెందిన, సర్పంచ్, ఎంపీటీసీ, ముగ్గురు వార్డు సభ్యులు ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందా రు. ప్రస్తుతం సర్పంచ్ వార్డ్ సభ్యుల పదవి కాలం ముగిసిపోవడంతో సర్పంచ్ రేగోండి శ్రావణ్ కుమార్, ఎంపీటీసీ శ్రీనివాస్, వార్డు సభ్యులు మంతటి యాదయ్య, హకీం పెట్ శ్రీనివాస్, గొబ్బురు నీలమ్మలను సంఘం తరఫున పూలమాలలు వేసి, శాలువాలు కప్పి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా ప్రతినిధులుగా గెలుపొంది, మచ్చలేని పాలన అందరూ అందించారణి... అభినందించారు. ప్రతిసారి మన వారిని ఎన్నికల్లో గెలిపిస్తూ, మన సాగరుల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఉప్పరి మల్లేశం, మంబాపూర్ సగర సంఘం అధ్యక్షులు పులప్ప, ఉప్పరి రవీందర్, అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బాల్క సుమన్ వ్యాఖ్యలు సరైనది కాదు

★ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06)ఃముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ముఖ్యమంత్రి హోదాలో ఉన్న రేవంత్ రెడ్డిని చెప్పుతో కొడతాను అని అనడం సరైన పద్ధతి కాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలి లేదంటే అడుగు అడుగున కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున అడ్డుకుంటారని హెచ్చరించారు. వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు.

# అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి
- 57 మంది లబ్ధిదారులకు రూ.57,06,612 విలువైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి

యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06)ః ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో యాలాల మండలనికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను మండల ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు అందజేసిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంది అన్నారు. సంక్షేమ పథకాలను పేదలకు అందించడమే తమ ప్రభుత్వం లక్ష్యం అన్నారు,కుల మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు మంజూరు చేస్తూ అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో యాలాల పిఏసిఎస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు భీమయ్య,కోలుకుందే హన్మంత్ ముదిరాజ్, కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు అనిల్ కుమార్,కలాల్ చంద్రశేఖర్ గౌడ్,దేవనూర్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బావిగి బద్రేశ్వర స్వామి వారినీ దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

- ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందించిన అర్చకులు



ఎమ్మెల్యే మనోహర్ రెడ్డినీ సన్మనిస్తున్న దృశ్యం

తాండూరు మేజర్ న్యూస్ ఫిబ్రవరి 06)ః తాండూరు పట్టణములో ఎంతో ప్రసిద్ధి పొందిఉన్న శ్రీ బావిగి బద్రేశ్వర స్వామి వారి నీ మంగళవారం నాడు తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి దర్శించుకున్నారు. దేవాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి పూజారుల చేత తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వీర శైవ సమాజం ప్రతినిధులు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ బద్రేశ్వర స్వామి దేవాలయం జిల్లాలోనే ఎంతో ప్రసిద్ధి పొందిఉన్నదని అన్నారు దేవాలయం అభివృద్ధికి పూర్తిగా సహాయ సహకారం అందిస్తానని పేర్కొన్నారు. అందుకు సంబంధించిన నివేదికను ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు డాక్టర్ సంపత్ కుమార్, మురళీ కృష్ణ గౌడ్, కౌన్సిలర్ సోమశేఖర్, నేతలు ఆర్. బస్వరజ్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఏపీఓలపై సస్పెన్షన్ వేటు

- పూడూరు,కుల్కచర్ల ఏపిఓలు రాములు,వెంకటేశ్వర్ గౌడ్‌లపై వేటు
- జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి06):2023-24 సంవత్సరంలో భాగంగా నర్సరీల నిర్వహణలో నిర్దేశించిన లక్ష్యాలకు పూర్తి చేయకుండ నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఇద్దరు ఏపీవో లను విధుల నుండి తాత్కాలికంగా తొలగించినట్లు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి వెల్లడించారు.మంగళవారం ఆయన జిల్లాలో చేపడుతున్న వివిధ పనుల పురోగతిపై దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా 2023-24 సంవత్సరంలో మండలాల వారిగా నర్సరీల నిర్వహణపై లక్ష్యాలను కేటాయించగా, అట్టి లక్ష్యాలను పూర్తి చేయాలని పలుమార్లు హెచ్చరించినప్పటికీ విధుల పట్ల నిర్లక్ష్యంగా వహించిన పూడూరు మండలం ఏపీఓ యస్. రాములు, కుల్కచర్ల ఏపీఓ కే.వెంకటేశ్వర్ గౌడ్ లను విధుల నుండి తాత్కాలికంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందున తమ వివరణ సంబంధిత ఎంపీడీవోకు వారం రోజులలో అందజేయాలని లేనియెడల నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# యాలాల బీసీ గురుకుల పాఠశాలలో గ్యాస్ సిలిండర్ లీక్

## పెను ప్రమాదంలో పలువురికి గాయాలు





గాయాలపాలైన మహిళ చికిత్స పొందుతున్న దృశ్యం



గురుకుల పాఠశాల

యాలాల్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 06): మండల పరిధిలో బిసి బాలికల పాఠశాలలో సోమవారం సాయంత్రం ప్రమాదవశాతుగా గ్యాస్ సిలిండర్ లీక్ కావడంతో పెను ప్రమాదం తప్పిందని హాస్టల్ వార్డెన్ భాగ్యలక్ష్మి తెలిపారు. ప్రమాదంలో విద్యార్థినులు ఎవరు అక్కడ లేరు గాయపడిన వారు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ముగ్గురు వంట పని చేసేవారు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగినా వెంటనే అప్రమత్తమైన సిబ్బందిగా ముగ్గురు అనిత, బసమ్మ, పార్వన బేగంలు గాయపడ్డ మహిళ సిబ్బందిని జిల్లా ఆస్పత్రికి తరలించారు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు ఆసుపత్రి సూపర్డెంట్ కెవిఎన్ మూర్తి తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారుల కొరడా



కూల్చివేతలు చేస్తున్నరెవెన్యూ

ఘట్ కేసర్ రూరల్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 06) : ప్రభుత్వ భూములలో అక్రమ నిర్మాణాలు చేపటితే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని డిప్యూటి తహశిల్దార్ సందీప్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. ఘట్ కేసర్ మండలం పకీర్ టెక్యా తండా సర్వే నంబర్ 1107లో అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను, పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడలో సర్వేనంబర్ 3/1లో నిర్మించిన నిర్మాణాలను మంగళవారం తెల్లవారు జామున రెవెన్యూ అధికారులు పోలీసు బలగాల సహకారంతో జేసిబి సహాయంతో పెద్ద ఎత్తున కూల్చివేతలు చేపట్టారు. బాధితులు పెద్ద ఎత్తున కూల్చివేతలను అడ్డుకున్నప్పటికి పోలీసు బలగాలతో అడ్డుకోని కూల్చివేతలు చేశారు. ఈ మేరకు డిప్యూటి తహశిల్దార్ సందీప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దళారుల మాటల నమ్మి పేద మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వ భూములలో నిర్మాణాలు చేపట్టి నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వ భూములలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు సాయి రామ్, పద్మాచారీలు, సిబ్బంది, పోలీసు బలగాలు పాల్గొన్నాయి.

# పెద్దేముల్ మండల పరిధిలోని ఆత్కూర్‌లో కుళ్ళిపోయిన శవం లభ్యం

- మృతుడు బషీరాబాద్ మండలం నవాంద్గీ గ్రామానికి చెందిన వడ్ల వీరేశం చారిగా గుర్తింపు

పెద్దేముల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి06):పెద్దేముల్ మండల పరిధిలో ఆత్కూర్ గ్రామ శివారులోని క్వారిలో కుళ్ళిపోయిన స్థితిలో మగ వ్యక్తి శవం లభ్యమైంది.ఆ మృతదేహం బషీరాబాద్ మండలం నవాంద్గీ గ్రామాని చెందిప వడ్ల వీరేశం చారి(40)ది పోలీసులు నిర్దారించారు.వీరేశం చారి గత కొన్ని సంవత్సరాల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ గురై తలకు తీవ్రమైన గాయాలు కావడంతో కొద్దిగా మతస్థిమితం లేకుండా అటు ఇటు తిరుగుతూ ఉండేవాడు. ఆ విధంగా గత నెల సంక్రాంతి పండుగ నాడు 15వ తేది రోజున ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. వాళ్ళ కుటుంబ సభ్యులు అన్ని ఏరియాల్లో వెతికిన అతని ఆచూకీ లభించలేదు.మంగళవారం ఆత్కూర్ తాండ శివారులో మూతపడిన క్వారీ యందు ఒక మగ వ్యక్తి శవం పడిందన్న సమాచారం వాళ్లకు తెలియగానే వారి అక్కడికి వచ్చి కుళ్ళిపోయినటువంటి శవం పైన గల బట్టలను చూసి అతను తప్పిపోయిన వడ్ల వీరేశం చారిగా గుర్తించినారు.



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీసులు.



మృతుడికి ఇద్దరు కూతుర్లు, భార్య కలరు. మృతుని అన్న శ్రీనివాసచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని తదుపరి దర్యాప్తు చేపట్టడం జరిగిందని ఎస్ ఐ కాశినాథ్ తెలిపారు.

## కేజీబీవీలో మహిళ అసిస్టెంట్ కుక్ కొరకు

# దరఖాస్తుల ఆహ్వానం

- కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06):కుల్కచర్ల కస్తూర్బా గాంధీ పాఠశాలలో మహిళ అభ్యర్థుల నుండి అసిస్టెంట్ కుక్ కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవి కిషన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అసిస్టెంట్ కుక్ కొరకు దరఖాస్తు చేసుకునే మహిళ అభ్యర్థులు ఏడవ తరగతి విద్య అర్హతతో పాటు 18 నుండి 45 సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఈనెల 12న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పూర్తి వివరాలతో కేజీబీవీ ప్రత్యేక అధికారి దేవి కిషన్ కి సమర్పించాలన్నారు. మరిన్ని వివరాల కోసం 9550335857 నంబర్ ను సంప్రదించండి.

# కేజీబీవీ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల విద్యాధికారి



రికార్డులు పరిశీలిస్తున్న మండల విద్యాధికారి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 06):కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలను మండల విద్యాధికారి హబిబ్ అహ్మద్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల హాజరు పట్టికను, ఇతర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. తెలుగు ఆంగ్లం భాషలలో విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలకు కృషి చేయాలని చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారి దేవి కిషన్ ఉన్నారు.

# చన్గోముల్ ఎస్ఐ కె.గిరి బదిలీ

- నూతన ఎస్ఐగా ఎస్.మధుసూధన్ రెడ్డి నియమాకం
- నేడో,రేపో బాధ్యతలు స్వీకరించనున్న నూతన ఎస్ఐ



బదిలైన ఎస్ఐ గిరి.

పూడూరు,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి06):చన్గోముల్ ఎస్ఐగా పనిచేస్తున్న కె.గిరిని బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన స్థానంలో కరణ్‌కోట్ ఎస్ఐగా పనిచేస్తున్న ఎస్.మధుసూధన్ రెడ్డిని నియమించారు. నూతన ఎస్ఐ మధుసూధన్ రెడ్డి నేడో,రేపో బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలుస్తుంది.చన్గోముల్ ఎస్ఐ కె.గిరి దాదాపు 9 నెలల పాటు ఇక్కడ విధులు నిర్వర్తించారు.

# నంది వనపర్తిలో ఉచితంగా కంటి వైద్య శిబిరం



యాచారం, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 06): మండల పరిధిలోని నంది వనపర్తిలో శంకర కంటి ఆసుపత్రి సహకారంతో మాజీ సర్పంచ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ... వివిధ గ్రామాల నిరుపేదలల్లో నుంచి ఉచితంగా 47 మందికి కంటి ఆపరేషన్లు చేయించడం జరిగిందన్నారు. ఇంకా నిరుపేదలు ఎవరైనా సరే ఈ ఉచిత కంటి ఆపరేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కంటి ఆస్పత్రి బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంలో నిరుపేద ఆర్థికంగా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి బృందం శివ. ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు విషం శెట్టి సంతోష్ గుప్త. ఎర్ర శివ కుమార్. వంశీ తదితరులు పాల్గొన్నారు.